




షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక









సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 9 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




# కొత్తగా కమలదండు!





- బీజేపీకి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు
- ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్‌లోకి బీజేపీ
- కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు
- తాజాగా రెండు ఎమ్మెల్సీల సీట్లు గెలవడంతో కొత్త ఆశలు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది

నిజామాబాద్

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో - మిగతా3లో




## రాష్ట్ర హక్కులపై ప్రతిపాదనలు

- తెలంగాణ ఎంపీల సంచలన నిర్ణయం..
- వాటి కోసం ప్రతిపాదనలు సిద్ధం..
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు
- ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు హాజరు
- బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరు

హైదరాబాద్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ - మిగతా3లో

## విలేకరి ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆర్ ఆర్ న్యూస్ విలేకరి అరెస్టు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 08

విలేకరి ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆర్ ఆర్ న్యూస్ విలేకరిని అరెస్టు చేసిన మెట్‌పల్లి, విలేఖరి గా చలామణి అవుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న ఆర్ ఆర్ న్యూస్ లో పని చేస్తున్న మెట్ పల్లి కళా నగర్ కు గట్టేపల్లి రాజశేఖర్(36) అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇతను గత కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ 'ఆర్ ఆర్ న్యూస్' పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో, విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు మరియు ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడు.
వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి, తాను విలేకరి నని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి, వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడు. గతంలో ఇలా రెండు మూడు సార్లు మెట్ పల్లి సీఐ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడు. అయితే, సీఐ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీంతో రాజశేఖర్ సీఐ పై కోపం పెంచుకుని, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 12, 2025న రాజేశ్వరరావు పేటలో అక్రమ మొరం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్-డివిజన్ డీఈఈ లక్కంపల్లి అరుణ్ కుమార్ ను కొందరు వ్యక్తులు అడ్డుకుని, బ్లాక్ మెయిల్ చేసి రూ. 1,50,000 వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు. దీంతో రాజశేఖర్ కూడా అరుణోదయ్ కుమార్‌ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడు. మార్చి 5, 2025న ఎస్ఆర్ ఎస్పీ క్యాంపులో అరుణోదయ్ కుమార్ ఉండగా, రాజశేఖర్ అతన్ని బెదిరించి రూ. 1,00,000 డిమాండ్ చేశాడు. లేకపోతే తన న్యూస్ లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడు. భయపడిన అరుణోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూ. 5,000 రాజశేఖర్ కు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడు. ఆ



తర్వాత, రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకుని సీఐ మెట్‌పల్లి మరియు పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడు. 'ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ' అనే వాట్సాప్ గ్రూపులో "ఓ రౌడీ షీటర్... ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల 1,50,000 తీసుకున్న రౌడీ షీటర్... స్థానిక సిఐ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని సిఐ అని ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి సిఐ ఎవరికి అమ్ముడు పోయారు.

అనే తప్పుడు కథనాన్ని ప్రచురించాడు. ఈ వార్తను చూపి అరుణోదయ్ కుమార్ ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడు. ఇట్టి విషయం అయి అరుణోదయ్ కుమార్, డి ఈ ఈ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు రాజశేఖర్ పై పి. కిరణ్ కుమార్, ఎస్ఐ మెట్ పల్లి కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని సిఐ



## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.




## నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

- నవ్‌సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది

# నిర్వీర్యమవుతున్న చట్టాలను పరిరక్షించుకోవాలి

-కార్మిక సంఘం జాతీయ నాయకులు ప్రసాద్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 08 :**కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి వెళ్లిన మీడియాను, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను రక్షించుకోవడానికి ఉధృతంగా జర్నలిస్టు సంఘాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ కార్మిక సంఘం జాతీయ నాయకులు పి. ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్ గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) చైతన్య వంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అధ్యక్షతన 'జర్నలిజం- వృత్తి సంఘం' అనే అంశంపై, 33 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులకు ఒక రోజు వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన ఈ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి ఎంతో ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం మీడియా రంగంలో వస్తున్న మార్పులపై జర్నలిస్ట్ సంఘం వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మునుముందు జిల్లా, మండల స్థాయిలో సైతం జర్నలిస్టులను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మీడియా పూర్తిగా బడా కార్పోరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అక్షర జ్ఞానాన్ని అందించి వేతనాలు పొందిన జర్నలిస్టులు తదనంతరం వార్తలు పంపి టిప్స్ పొందే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు యాజమాన్యాలు విధించే టార్గెట్స్ కనుగుణంగా యాజమాన్యాలకే జర్నలిస్టులు డబ్బులు ఇచ్చే దుస్థితి ఏర్పడిందన్నారు. యాజమాన్యాల టార్గెట్ లతో మండల, డివిజన్ స్థాయిలో పని చేసే జర్నలిస్టులు బెదిరిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందన్నారు. విధి నిర్వహణలో సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ పరాయికరణ నుండి బయట పడాల్సిన అవసరం ఉందని సూచించారు. సమాజంలో మళ్లీ పాత్రికేయుల పాత్ర కీలకమైన పరిస్థితులు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని, ఉత్తమ పౌరులుగా జీవించాలని ఆయన సూచించారు.

**మారుతున్న చట్టాలతో జాగ్రత్త -కె.శ్రీనివాస్ రెడ్డి**

మారుతున్న చట్టాలతో ప్రతి జర్నలిస్టు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐజేయూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమించి జర్నలిస్టుల సంక్షేమం కోసం సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం మార్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 44 చట్టాలు ఉండగా 29 చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చిందన్నారు. కొత్త చట్టాలు అన్నీ కూడా వేల కోట్ల పెట్టుబడిదారుల యజమానులకు అనుకూలంగా తయారు చేసినవే నని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కొత్త చట్టాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో సంఘం కార్యకలాపాలను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే మానవీయంగా ఆలోచించి ఖండించాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై ఉంటుందన్నారు. సంఘం ప్రయోజనం, ప్రతిష్టను దెబ్బతీసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించారు. సంఘం బాధ్యుల పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలుకగా, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.రాములు, ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బి.సంపత్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వి.యాదగిరి, కె.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిరణ్, ఏ.రాజేష్, రాజేశ్వరి, డి.జి.శర్మ, ఎలగందుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ ఈవో పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

– ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 8:** గ్రామంలోని పెద్ద మనుషులు సొంత డబ్బులు, రాజకీయ నాయకులు, భక్తులు, దాతల సహకారంతో దేవాలయం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెంది నిత్య పూజలతో భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా మారిందని కొండాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మరియు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానాలను అభివృద్ధి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గత మూడున్నర నెలల క్రితం ఎండోమెంట్ ఈవో అరుణ కుమారి దేవాలయంలోని డబ్బులను ఆమె క్లర్కు ద్వారా ఫోన్ పే చేయించుకొంటున్నారని తెలిపారు. శనివారం రోజు దేవాలయం నిర్వహించిన సమావేశం లో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి నిత్య పూజలు, అన్నదానాలు, శివరాత్రి, బ్రహ్మోత్సవాలు, తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, స్వామి వారి కళ్యాణం, ఊరేగింపు ఇలా అన్ని రకాల ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అర్చకులకు, సిబ్బందికి, పూజలకు, అన్నదానాలు కు ఇతర అలంకరణ లకు, ఊరేగింపులు, ఖర్చులను ఆలయ కమిటీ వారే చెల్లించేవారమని,.కరోనా టైం లో ఆదాయం లేకపోయినా తమ సొంత డబ్బులతో జీతాలు చెల్లించి, దేవాలయాన్ని అభివృద్ధి చేశామన్నారు. మా సొంత డబ్బులు, దాతల సహకారంతో అభివృద్ధి చేసి, పూజలు, దూప, దీప నైవేద్యాలు నిర్వహిచామన్నారు. ఈవో చేసిన అక్రమాలను గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులను వాడుకొని, దేవాలయం డబ్బులు డ్రా చేసి పూజా స్టోర్ కు 24 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా 84 వేల చెక్కు ఇచ్చి మిగతా డబ్బులు వాడుకుందని ఆధారాలతో సహా స్థానిక ఎమ్మెల్యే, పి ఏ సి. చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే ఆయన లెటర్ హెడ్ పై ఎండోమెంట్ అధికారులకు, ఏసీబి వాళ్ళ దృష్టి కీ తీసుకెళ్లామని తెలిపారు. ఈ నెల ఆరో తేదీన ఎండోమెంట్ అధికారులు హుండీ తెరవడానికి వస్తే తాము అడ్డుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే ఎండోమెంట్ అధికారులు తో మాట్లాడి హుండీలు తెరవడానికి వారం రోజులు గడువు ఇవ్వాలని సూచించారు. అందుకు ఒప్పుకున్న అధికారులు అక్కడ నుండీ వెళ్లిపోయారని అన్నారు. ఈ విషయం పై తగు విచారణ జరిపి



అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు గంగల నర్సింహా యాదవ్, జనరల్ సెక్రటరీ ఉట్ల దశరత్, సెక్రటరీ గంగల రాధాకృష్ణ యాదవ్, కమిటీ సభ్యులు ఉట్ల రమేష్, మహిరత్నం, సంతోష్ కుమార్, ఉట్ల అనిల్ రాజ్, భీమని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు.



బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ – గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!

**ఢిల్లీ:** మహిళా దినోత్సవం రోజున బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ఆ రాష్ట్ర మహిళలకు తీపి కబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా నెలకు రూ. 2,500 చొప్పున అందిస్తామని ఢిల్లీ సర్కార్ స్పష్టం చేసింది. 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని ఢిల్లీ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో మహిళలకు రూ. 2500 స్కీమ్‌కు ఆమోద ముద్ర పడింది. దీనిపై సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ.. ' ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం. మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం. దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం' అని ఆమె తెలిపారు. ఈ స్కీమ్ కోసం రూ. 5,100 కోట్ల బడ్జెట్ ను కేటాయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీని తన నేతృత్వంలోనే ఏర్పాటు చేసి మరీ పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకోసం ఒక వెబ్ పోర్టల్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఈ పథకం కోసం రిజిస్ట్రేషన్లు అతి త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు రేఖా గుప్తా. మహిళా సమృద్ధి యోజనా పథకానికి ఆమోద ముద్ర పడింది. ఇందుకోసం పోర్టల్ త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. ఇక్కడ నుంచి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు సంబంధించిన వివరాలను పోర్టల్ పొందుపరుస్తాం. దీనికి ముగ్గురు మంత్రుల కమిటీ ఉంది. కపిల్ శర్మ, అశిష్ సూద్, పర్వేష్ వర్మలతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని మంత్రి మన్ జిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

## మార్కెట్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 8:** మహిళ దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో యార్డులో పని చేసే చాటా మహిళ కార్మికులను మార్కెట్ కమిటి అధ్యక్షులు కూన గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు మరియు పాలక వర్గ సభ్యులు అందె భావితా రాణి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి , డైరెక్టర్లు గోరుమంతుల ప్రవీణ్ సంగు గంగాధర్, ఆపరేటర్ సతీష్ మహిళా కార్మికులు, కార్యదర్శి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కోరుట్ల బస్సు డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి మార్చి 8:** కోరుట్ల డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల డిపో లోని మహిళా కండక్టర్లు మరియు ప్రతిరోజు బస్సులో ప్రయాణించే కొంతమంది మహిళా ప్రయాణికులతో నిర్వహించారు . అలాగే డిపో మేనేజర్ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ డిపో లోని మహిళా కండక్టర్లు కు ఆటల పోటీలు నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతుల ప్రధానం చేశారు. ప్రతిరోజు బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులను కూడా శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాన్ని అందించి వారిని అభినందించారు .ఇట్టి కార్యక్రమంలో డిపో మహిళలు మహిళా ప్రయాణికులు డిపో ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

## భక్తితో ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకాలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి మార్చి 8 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక ఐలాపూర్ రోడ్డులో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ఆవరణలో గల అభయాంజనేయ స్వామి గుడిలో జై హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో (మండల దీక్ష) హనుమాన్ దీక్ష స్వాములు శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేసి తమలపాకులు జిల్లేడు ఆకులు జిల్లేడు పూలు తీరొక్క పూలదండలు తో అలంకరణ చేసి శ్రీరామ నామ మరియు అంజన్న నామాలతో భజనలు చేసి నైవేద్యాలు సమర్పించి, భక్తి పరవశంతో పులకించిపోయారు, ఇట్టి పూజా కార్యక్రమంలో గురు స్వామి జంగం అనిల్ స్వామి, బాలె మహేష్ కుమార్ స్వామి, ఇందూరి విజయ్ స్వామి, శ్రీరాముల దివాకర్ స్వామి, ఆడెపు మహేష్ స్వామి, దేవరాజు స్వామి, చక్రపాణి స్వామి, శ్రీనివాస్ స్వామి, భూమేష్ స్వామి,రాజు స్వామి, రాజరెడ్డి స్వామి, మణిరత్నం స్వామి, సాయి కృష్ణ స్వామి, మల్లేష్ స్వామి, అంజన్న స్వామి, సంతోష్ స్వామి, మధు స్వామి, నారాయణస్వామి, శివాజీ స్వామి, గౌనె వినయ్, హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాక్, ఆఫ్గన్‌లకు అమెరికా వెళ్లడం కష్టమే

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్‌పైదృష్టి పెట్టారు.డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10-16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది.2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్‌ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు,

## మహిళా రైతు కూలీలు

# అన్ని రంగాల్లో రాణించాలి - కంచం అనీల్

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీరాములపల్లి రైతు సంఘం దగ్గర డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా రైతులకు కూలీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని బీసిఐ క్షేత్ర సిబ్బంది మహిళా రైతులకు కూరగాయల విత్తనాలు కంచం అనీల్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా రైతు కూలీలకు పిపి కిట్టు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని బీసీఐ ప్రాజెక్టు పియు రిస్కో పింగ్ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు మరియు కూలీల జీవనోపాధి గురించి వివరిస్తూ మహిళల లకు అన్ని రంగాల్లో భాగస్వామ్యం మరియు గుర్తింపు కల్పించాలని మహిళలకు కావలసిన ఆహారంలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి ఆయన వివరించారు. అలాగే మహిళా రైతులు వ్యవసాయ పనులతో పాటు ఇతర జీవనోపాదుల పై దృష్టి సాధించాలని మరియు కూలీలు అదనపు ఆదాయం కొరకు వారికి కావాల్సిన జీవనోపాధి గురించి ఆయన వివరించారు. బాల కార్మికుల నిర్మూలన,బలవంతపు కూలి ఉండకూడదని మరియు

కూలీలు స్వేచ్ఛగా పని చేసుకోవాలని వారి హక్కులపై అవగాహన కల్పించామని ఆయన అన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. రసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



గురించి ఈ సందర్భంగా వారు వివరించారు. ఈసమావేశంలో బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది రావుల రాకేష్, సతీష్ మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఏసిపి కార్యాలయంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి మార్చి 08:** పట్టణం లోని ఏసిపి కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులను ఘనంగా సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించ బడతారో అక్కడ దేవతలు కొలువు ఉంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని , స్త్రీలలో తల్లిని చూడాలన్నారు. కఠినమైన పోలీసు ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్ లతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలను ఘనంగా సత్కరించిన పోలీస్ స్టేషన్ సిబ్బంది**






**షణ్ముఖ వెలుగు , సిటీ ప్రతినిధి మార్చి 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్,మేడిపల్లి పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ స్పెక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని, తమ జీవితంలో ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ , అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లు గా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లు గా, డాక్టర్లు గా, శాస్త్ర వేత్తలుగా, విద్యావేత్తలు గా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత, ఓపిక ఎక్కువ అని, కార్పొరేట్ యుగంలో కూడా మహిళలు ఉన్నతంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. ఇతర వృత్తుల్లో కంటే పోలీస్ వృత్తిలో మహిళలకు సవాళ్లు అధికంగా ఉంటాయని అన్ని సవాళ్లను అధిగమిస్తూ, మహిళా సిబ్బంది గృహ హింస, మహిళలు, చిన్నపిల్లల పట్ల జరిగే నేరాల పట్ల మరియు వైవాహిక వివాదాల్లో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఇన్ స్పెక్టర్ బాలస్వామి అందరూ ఎస్సైలు,సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు పాల్గొని మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు.

## ఇంటి పేరు నిలబెట్టడం లో ఇల్లాలి పాత్ర అమోఘం

... చింతకింది కృష్ణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 08:** కుటుంబ ఇంటి పేరును నిలబెట్టడం లో ఇల్లాలి పాత్ర ఆమోఘమని తెలంగాణ భాషోద్యమ సమితి కన్వీనర్ చింతకింది కృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని కానీ సెల్ ఫోన్ తో కొన్ని అనర్థాలకు దారితీస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ తో కలిగే దుష్ప్రభావాన్ని పాట ద్వారా సవివరంగా వివరించారు. చాటింగ్ ల పేరిట చీటింగ్ చేస్తూ కుటుంబ కలహాలను సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళా మణులు చైతన్య వంతులై సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పేర్కొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవం





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ సభా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు పూజించ బడతారో అక్కడ సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించుకోవడం అని తెలిపారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య మాట్లాడుతూ క్లబ్ క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఫ్రెండ్స్ క్లబ్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి, తెలంగాణ భాష అభివృద్ధి బాధ్యులు చింతకింది కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్ సభ్యులు యాట సందీప్ కళాశాల మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు చైతన్య గీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు టై బ్యాచులు అందజేశారు.

## పిచ్చి కుక్కల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి

- కన్నూర్ లో పిచ్చి కుక్కల స్వైర విహారం
- మండల అధికారులు చొరవ చూపాలి
- కన్నూర్ గ్రామస్తుల వినతి



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 08:** కమలా పూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని రోడ్ల పైకి వచ్చి జనాలను కరుస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. స్కూల్ కి వెళ్లే విద్యార్థులు సైతం స్కూల్ కు వెళ్ళాలన్నా భయపడుతూ ఎవరో ఒకరు తోడు ఉంటేనే వెళ్లే పరిస్థితి ఉందని, అధికారులు కుక్కల బెడద నుండి కాపాడాలని కన్నూర్ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికే కన్నూర్ గ్రామం లోని కుక్కల వల్ల చాలా మందికి గాయాలయ్యాయని రాత్రి అయితే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బయటికి రావాల్సి వస్తుందని పిల్లలు బయటికి వెళ్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన చెందుతున్నారు. బైక్ ల పై వెళ్లే వారికి కుక్కలు అడ్డు గా రావడం తో యాక్సిడెంట్ లు కూడా జరిగాయని ప్రజల ప్రాణాలకు ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే మండల అధికారులు తక్షణమే స్పందించి కన్నూర్ లో పిచ్చి కుక్కల బెడద లేకుండా చేసి గ్రామ ప్రజలను కాపాడాలని కన్నూర్ గ్రామ ప్రజలు మండల అధికారులను కోరుతున్నారు.

## నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 08:** ఉప్పల్ నియోజకవర్గం లో గల నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని విస్టా హెూమ్స్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కీలకమైన కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విస్టా హెూమ్స్ కార్యవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట్లో విషాదం వరుడు ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 08:** మెట్ పల్లి మండలం రామచంద్రం పేట గ్రామానికి చెందిన లక్కినపల్లి కిరణ్ తండ్రి లింబాద్రి (37) అదే గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం నిశ్చయమైన రేపు పెళ్లి ఉండగా తనకు గల అనారోగ్య సమస్యల కారణంగా పెళ్లి తర్వాత గొడవలు జరిగి సమస్యలు వస్తాయేమోనని పెళ్లి ఇష్టం లేక నిన్న రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని చనిపోయాడు . మృతుని తల్లి లక్కినపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు మెట్ పల్లి పోలీస్ పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 08:** మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో పాటు వేంపేట ఎస్ ఆర్ గార్డెన్స్ ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై రాగా వారిని ఆపి తనిఖీలు నిర్వహించగా వారి వద్ద గంజాయి లభించింది వారిని విచారించగా ఒకరు తన పేరు సునావత్ సాయి నాయక్ (30) ఎర్రాపూర్ తండా ఇబ్రహీంపట్నం మండలం అని రెండవ వ్యక్తి అజ్మీరా శ్రీనివాసు నాయక్ (20) సత్తెనపల్లి గ్రామం నిర్మల్ జిల్లా అని వారిద్దరు కలిసి నిర్మల్ జిల్లాలోని కొమ్మ గూడెం వద్ద చౌహాన్ రమేష్ నాయక్ వద్ద 3000 రూపాయలు పెట్టి గంజాయి కొనుక్కొని మెట్ పల్లి లో వాటిని చిన్నచిన్న ప్యాకెట్లు గా తయారు చేసి ఎక్కువ ధరకు అమ్ముదామనుకొని తీసుకుని రాగా వెంటనే అదుపులోకి తీసుకొని గంజాయిని బైకును మరియు వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లు ఈ సాక్షి ద్వారా వీడియో తీసి పంజుల సమక్షంలో స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి సిఐ నిరంజన్ రెడ్డి వారిని తదుపరి చర్య నిమిత్తము రిమాండ్ కు తరలిస్తామని మరియు పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు

## చెరువు మరమ్మత్తు పై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి మార్చి 8:** శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధి చెందిన తాటి పాముల గ్రామంలోని వీరు సముద్రం పెద్ద తూము దగ్గర ఏర్పడిన మరమ్మతులకు సంబంధించిన పనుల గురించి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకు పోగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు, సంబంధిత శాఖ అధికారులకు మరమత్తు పనులను చేయవలసిందిగా ఆదేశించారని గ్రామ ప్రజలు తెలిపారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి తక్షణమే స్పందించి నందుకు తాటి పాముల గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 08:** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేస్తానని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా గిటే మహేష్ బాబా సాహెబ్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ని అన్ని గ్రామాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారికి మేము ఉన్నామని భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ విధులు వుంటాయని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు

## ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులకు ఘనంగా సన్మానం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 08:** ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారులకు సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమాకాంత్ లు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం అభినందనీయమని మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు లేనిది ఈ సృష్టి లేదని సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవించ బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని , ప్రతి ఒక్కరూ మహిళలను చిన్న చూపు చూడకుండా వారిని గౌరవించాలని సిఐ కోరారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 08:** పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని శాలువాలతో మెమెంటో లతో సత్కరించారు .అలాగే హౌస్ కీపింగ్ మహిళలకు చీరలు బహుమతిగా అందించారు .ఈ సందర్భంగా మహిళల పట్ల గౌరవంగా మెదలాలని ప్రతి పురుషుడు మహిళలను గౌరవించిన రోజు సమాజంలో శాంతి విరాజిల్లుతుంది అని ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ కనకయ్య తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిగా భార్యగా చెల్లిగా కూతురు గా ఉంటూ ఎన్నో రకాల విధులు నిర్వహిస్తున్న మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు

## బిజెపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 08:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ లో బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయం లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని డివిజన్ లోని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఝాన్సీ పద్మా రెడ్డి ,బాబీ నీలా నాగమణి కృష్ణవేణి,వాని,లక్ష్మి,రాధ,సోనీ,అనిత,దీపిక, వీరారెడ్డి, నార్ల కంటి దుర్గయ్య, నార్ల కంటి ప్రతాప్, నల్ల నాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,సురేష్ గౌడ్,సైదులు,సతీష్ చక్రవర్తి, వేముల రమేష్,ప్రసాద్ శర్మ,పాపయ్య,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్, శ్రావణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు










**షణ్ముఖ వెలుగు చందా నగర్ ప్రతినిధి మార్చి 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చందా నగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా సోదరి మణులను శాలువాలతో సన్మానించి, వారికి చీరలను అందచేసి, కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకెపూడి గాంధీ

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, చీరలను అందచేసి, మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని,ఆర్థిక స్వాలంబన పొందాలని,పురుషులతో సమానంగా పోటీ పడాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.

'స్త్రీ' లేకపోతే జననం లేదు!
'స్త్రీ' లేకపోతే గమనం లేదు!
' స్త్రీ' లేకపోతే సృష్టిలో జీవం లేదు!
'స్త్రీ 'లేకపోతే అసలు సృష్టి లేదు!

సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అదేవిధంగా ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్లి అయ్యి మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అమ్మ వలె, అన్న వలె, మేనమామ వలె అండగా ప్రభుత్వం నిలుస్తుంది అని మహిళలు అన్ని రంగాలలో నిలవాలని, మహిళ సాధికారికత సాదించాలని, మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు అని, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాలు తాకేలా ఘనంగా నిర్వహించుకోవలని మహిళ లోకం కు మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నాగరాజు, ఓ వెంకటేష్, ఎల్లమయ్య, భవాని, నరేందర్ బల్లా, యశ్వంత్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా మీడియా పని చేయాలి

**ఐ జే యూ జిల్లా అధ్యక్షులు చిత్త నూరి శ్రీనివాస్**

**మరిపెడ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ కి అభినందనలు**




**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి మార్చి 08:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇటీవల నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలలో, ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు,ప్రెస్ క్లబ్ బాధ్యులు కురవి లోని భాస్కర నిలయంలో టీయుడబ్ల్యూజే (ఐ.జే.యు) జిల్లా అధ్యక్షులు, చిత్త నూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు,బొకేలతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ బాధ్యులను చిత్త నూరి శ్రీనివాస్ అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ, ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ, బాధిత ప్రజల పక్షాన నిలుస్తూ, జర్నలిజం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా బాధ్యతలు నిర్వర్తించాలని సూచిస్తూ పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం కురవి లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని జిల్లా అధ్యక్షుడు చిత్త నూరి శ్రీనివాస్ తో కలిసి మరిపెడ ప్రెస్ క్లబ్ బాధ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడా నాగేందర్ మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడ్. శ్రీ కుమార్ ఉపాధ్యక్షులు చింత వెంకన్న, తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్, గండి.నాగరాజు ప్రధాన కార్యదర్శి మహేందర్ , సహాయ కార్యదర్శి భాష్పంగు వెంకన్న, సిలువేరు. ఉపేందర్ కోశాధికారి డాక్టర్ డిఎస్ రాజు, నిర్వహణ కార్యదర్శి బోడా శ్రీనివాస్,గౌరవ సభ్యులు అశోక్, షనావాజ్,సోమన్న ఈ సి మెంబర్స్ దేవర శెట్టి లక్ష్మీనారాయణ,సత్య శ్రీనివాస్ ,షేక్ యాకూబ్ పాషా, అఫ్జల్ ఖాన్,అలవాల ఉమేష్ తదితరు సభ్యులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ





**మహిళలు అని రంగాల్లో రాణించాలి**

**మహిళ అభివృద్ధిపై ప్రభుత్వం కట్టుబడింది**

**షణ్ముఖ వెలుగు, సిటీ ప్రతినిధి, మార్చి 8:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళా అభివృద్ధి, సాధికారత కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మంత్రి స్వీట్లు పంపిణీ చేశారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంధం పుష్ప మన్యం కార్యదర్శి మంజుల, పార్వతి దేవి,సునీత మల్లెల, జయ శ్రీ,రాజ లక్ష్మి, రాధిక, ఈశ్వరమ్మ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, సలహా దారులు సంగీతపు రాజలింగం, ప్రధాన కార్యదర్శి ఉప్పల రావు, శ్రీకాంత్,గ్యార శ్రీనివాస్ అశోక్ గౌడ్,అజయ్ కార్తిక్,గౌతం సింగ్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖ ను కలిసిన వొడితెల ప్రణవ్

**– త్వరలోనే ఇళ్ళందకుంట ఆలయ కమిటీ ఏర్పాటు**

**– హుజురాబాద్ లోని దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత**

**– రాములోరి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 08**
నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల అర్చకుల సమస్యలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ సందర్భంగా అపర భద్రాద్రి గా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి,బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.